TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 239 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.27.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

రిపోర్టర్లు కావలెను

TGTEL/25/A1907 అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న TGTEL/25/A1907 అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.


ఇంకెందుకు ఆలస్యం

9849973404, 6304156955

వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

## పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





రాయికల్ అమృత్ తెలంగాణ మార్చి 26: పట్టణంలో గుడేటి రెడ్డి సంఘంలో రాయికల్ పట్టణ మండలానికి చెందిన 76 మంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం లో భాగంగా మంజూరైన 76 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో చిరంజీవి ఎమ్మార్వో నాగార్జున మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్,వైస్ చైర్మన్ సౌజన్య శ్రీదర్ రెడ్డి,ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,సర్పంచులు,కౌన్సిలర్ లు,మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ సంఘ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు

రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో 20 లక్షలతో రెండు,భూపతి పూర్ గ్రామంలో 20 లక్షలతో రెండు,వడ్డే లింగాపూర్ గ్రామంలో 10 లక్షలతో ఒకటి,వడ్డెర కాలనీ లో 10 లక్షలతో ఒకటి,చర్ల కొండాపూర్ గ్రామంలో 10 లక్షలతో ఒకటి మహిళా సంఘం భవనాలకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి ఎమ్మెర్వో నాగార్జున, ఏంపిఓ సుష్మా ఏఈ ప్రసాద్,ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచులు ఆకుల అంజా గౌడ్, గుర్రం భావన,బండారి మానస సాయి రాజ్, భోదాసు చంద్రశేఖర్,దేవుని రవి, ఉప సర్పంచ్ లు చాంద్ పాషా,సంజీవ చారి,బోదాసు రాజేష్, భూక్యా శంకర్, లక్ష్మీ నారాయణ,నాయకులు మోర హనుమండ్లు కోల శ్రీనివాస్ ఏనుగు మల్లారెడ్డి రవీందర్ రావు బెజ్జంకి మోహన్ గన్నె రాజిరెడ్డి సురేందర్ నాయక్, అనుపురం శ్రీనివాస్, ముఖీద్,తిరుపతి గౌడ్, ,గ్రామ మండల నాయకులు అధికారులు మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ బుద్ధ విహార్ లో 11 వ రోజు కొనసాగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞాన దీక్షలు.



నిర్మల్ జిల్లా మార్చ్ 26 (అమృత్ తెలంగాణ ) నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ బుద్ధ విహార్ లో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో 11 వ రోజు కొనసాగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞాన దీక్ష లు. ముందుగా గౌతమ బుద్ధుడు విగ్రహానికి, సామ్రాట్ అశోక చక్రవర్తి , అంబేద్కర్ చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి పంచశీల ప్రార్థన చేశారు. అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞాన దీక్ష లను స్వీకరించారు. తెల్లని డ్రెస్సులు నీలి కండువాలు ధరించారు మహానీయుడు మాన్యశ్రీ కాన్షిరాం జయంతి రోజు ప్రారంభమైన ఈ దీక్ష లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు కొనసాగనున్నాయి. ఇంకా ఎవరైన దీక్ష స్వీకరించ దలిచిన వారు మధ్యలో ఎప్పుడైన స్వీకరించ వచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు కొంతం మురళీధర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు ఈరోల పురుషోత్తం, సింగరి జగదీష్ , భగత్ నారాయణ, మధుకర్ గైక్వాడ్, సంఘర్ష్ గైక్వాడ్, చేతన్ గైక్వాడ్, కుంటోల్ల సంఘమిత్ర లు తదితరులు పాల్గొన్నారు. మరియు ఈ సందర్భంగా సామ్రాట్ అశోక చక్రవర్తి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. సామ్రాట్ అశోక్ చక్రవర్తి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వాల్న చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామ్రాట్ అశోక చక్రవర్తి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. సామ్రాట్ అశోక్ చక్రవర్తి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. అనంతరం రావుల గంగన్న గ్రంథ పఠనం చేశారు . స్వీట్లు, పండ్లు, పులిహోర, పాయసం పంపిణీ చేశారు . వందన సమర్పణతో ముగించారు.

# ఆరోగ్య శ్రీ పరిధిలో డీ-అడిక్షన్ సెంటర్లు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఆరోగ్య శ్రీ పథకం అమలయ్యే జిల్లా ఆస్పత్రులు, బోధనాసుపత్రుల్లో డీ–అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, వాటిని ఆ పథకం పరిధిలోకి తేవాలని బీఆర్ఎస్ సభ్యుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అత్యవసర వైద్యం కోసం ఎవరైనా ఐసీయూలో చేరితే ఆస్తులను తెగనమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ఐసీయూలను కూడా ఆరోగ్య శ్రీ పరిధిలోకి చేర్చి, పేదలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం (ఈహెచ్ఎస్) కింద ఆపరేషన్లకు ప్రభుత్వం ఇచ్చే ప్యాకేజీలు సరిపోవటం లేదని, అందువల్ల వాటి రేట్లను పెంచాలని కోరారు. ఆరోగ్య శ్రీ నిధుల విడుదల కోసం గ్రీన్ ఛానల్‌ను ఏర్పాటు చేసినా.ఉపయోగం లేకుండా పోయిందని వాపోయారు. మాతా శిశు సంరక్షణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్‌సీహెచ్ కిట్లను అందజేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని నిలిపేశారని చెప్పారు. కావాలంటే ఆ కిట్‌కు ఇందిరమ్మ కిట్ అని పేరు పెట్టుకోండి, కానీ పథకాన్ని మాత్రం ఆపకండని విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు మాట్లాడుతూ... ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచామంటూ ప్రభుత్వం చెబుతోంది, కానీ ఆ మేరకు బడ్జెట్ పెరగలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ కింద ఆస్పత్రులకు నిధులను ఎందుకు విడుదల చేయటం లేదని ఆయన ప్రశ్నించారు.

# బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






అమృత్ తెలంగాణ మంచిర్యాల న్యూస్ మార్చి 26, 2026: జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో వివిధ విభాగాలలో పని చేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించాలని, ఈ మేరకు మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించేందుకు డి ఎం ఎఫ్ టి నిధుల నుండి ఆటోలు అందించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సి.ఎస్.ఆర్. నిధుల నుండి 2 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, విద్యుత్ బిల్లులు తగ్గించే ఆలోచనలో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో నిరంతరం త్రాగునీటిని సరఫరా చేసేందుకు పనులు కొనసాగుతున్నాయని, ముల్కల్ల నుండి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డులలో సిబ్బంది కొరత ఉన్నట్లయితేహొహొసమకూర్చుకునేందుకు పాలకవర్గం సమన్వయంతో చర్యలు తీసుకోవచ్చని, ప్లాస్టిక్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం విక్రయించి మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో షాపులు తీసుకున్న వారి వద్ద నుండి అద్దె క్రమం తప్పకుండా వసూలు చేయాలని, ఖర్చులు తగ్గించి ఆదాయం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026–27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ 32 కోట్ల 42 లక్షల రూపాయల అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని, ఇందులో 4 కోట్ల 77 లక్షల రూపాయలు సాధారణ ఆదాయం ( గ్రాంట్లు కాకుండా), 26 కోట్ల 28 లక్షల రూపాయల గ్రాంట్లు, 81 లక్షల రూపాయల డిపాజిట్లు, అడ్వాన్సులు, 55 లక్షల రూపాయల నిలువ ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో 1 సంవత్సర కాలంలో మురికివాడలను పూర్తిగా అభివృద్ధి చేసే విధంగా అందరి సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, మున్సిపల్ పరిధిలోని పారిశుద్ధ్యం, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంపై పాలకవర్గ సభ్యులు జవాబుతారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని రంగాలను అభివృద్ధి చేసే విధంగా బడ్జెట్ కేటాయించడం జరుగుతుందని, ఆయా కేటాయింపుల ప్రకారంగా నిధులను వినియోగించి అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అర్హత గల ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డుల కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ సీతారాముల కళ్యాణానికి సీఎం

ముఖ్యమంత్రిగా రెండోసారి భద్రాద్రి వేడుకలకు రేవంత్‌రెడ్డి

రూ.351 కోట్ల ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సీఎంతో పాటు హాజరుకానున్న ఏడుగురు మంత్రులు

2000 మంది పోలీసులతో భారీ భద్రత

ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



భద్రాచలంలో శుక్రవారం నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు హాజరవుతున్నారు. హైదరాబాద్ నుంచి వాయు మార్గంలో ముఖ్యమంత్రి ఉదయం 10:15 గంటలకు స్థానిక సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌లో హెలికాప్టర్ దిగుతారు. పదిన్నర గంటలకు రామాలయ ప్రాంగణానికి చేరుకుంటారు. ముఖ్యమంత్రితో పాటు ఏడుగురు మంత్రులు వస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రభుత్వం తరపున మిథిలా స్టేడియంలో జరిగే కల్యాణ వేడుకలో పాల్గొని సీతారాములకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.

2వేల మంది పోలీసులతో భారీ భద్రత

ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని భద్రాచలం పట్టణం ఆధ్యాత్మిక శోభతో పాటు కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. నేడు ముఖ్యమంత్రితో పాటు ఏడుగురు మంత్రులు హాజరవుతున్న దృష్ట్యా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో 2000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాల్లో ఎక్కడా ఇబ్బందులు కలగకుండా తలంబ్రాలు, ప్రసాదాల కౌంటర్లను భారీగా ఏర్పాటు చేశారు. పట్టణమంతా డ్రోన్ కెమెరాలు, సీసీటీవీల నిరంతర పర్యవేక్షణలో ఉండేలా చర్యలు చేపట్టారు.

# అఖండ హరి నామ సప్తా మహోత్సవ కార్యక్రమం లో బలరాం జాదవ్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చోడ మండలం ముక్రా (కె ) గ్రామంలో నిర్వహిస్తున్న అఖండ హరి నామ సప్తా కార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై కుంకుమ మహోత్సవం కార్యక్రమం లో పాల్గొన్నా రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్. ఈ మహోత్సవ కార్యక్రమం లో గ్రామస్థులంతా భక్తి శ్రద్ధలతో పాల్గొని హరి నామ కీర్తనలను వింటారు, పిలవగానే వచ్చినందుకు గ్రామస్థులు బలరాం గారిని శాలువ తో సన్మానించడం జరిగింది. అలాగే ముక్రా (బి) గ్రామం దగ్గర సంజీవ్ ఖేర్ గారి చేను లో నిర్మిస్తున్న రాధా కృష్ణ ఆలయాన్ని సందర్శించి పూజ నిర్వహించడం జరిగింది.

# మృతి చెందిన ఖాతార్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం..



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా, నర్సాపూర్ జి, గ్రామనికి చెందిన పాలకుర్తి మోహన్ రావు ఖాతర్ దేశం వలస వెళ్లి ఉద్యోగం చేస్తున్న సమయంలో అప్పుల భారాన్ని తట్టుకోలేక దురదృష్టవశాత్తు ఇటీవల ఆత్మహత్య చేసుకొగ, ఈ ఘటనతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. నిత్యం సామజిక స్పృహ కలిగి ఉండి తోటి కార్మికుడు మృతి చెందడం చూసి చలించి పోయి, ఖతార్ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని అక్కడి తెలంగాణా గల్ఫ్ సమితి (టి.జి.ఎస్.) బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో, క్లిష్ట పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు తోడ్పాటు అందించడం తమ బాధ్యత గా భావించి, వారి కుమార్తె పేరునా రూ.1,50,000 (ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఫిక్సడ్ డిపాజిట్ రూపంలో జమ చేస్తూ బండ్ ను నేడు జగిత్యాల జిల్లా కు చెందిన సంఘ నాయకులు సుందరగిరి శంకర్ (ఇండియాన్ ఎంబాసి ఖాతార్ లో లేబర్ అండ్ ఫిషర్ మ్యాన్ విభాగం ఇండియన్ కమ్యూనిటీ బెనవాలెంట్ ఫోరమ్ నాయకులు), ప్రవాసి మిత్ర యూనియ అధ్యక్షులు, ఎన్ఆర్ఐ.రాష్ట్ర అడ్వైసరి కమిటి సభ్యులు స్వదేశ్ పరికిపండ్ల, నాయకులు దొంతి అరవింద్, కుమార్, కలిసి కుటుంబానికి కలిసి నేడు ఈ సహాయం అందజేశారు.

# రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



కలెక్టర్ కు స్వాగతం పలుకుతున్న ఉద్యానవన శాఖ జిల్లా అధికారి నర్సయ్య పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం మావల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్షాధార ప్రాంతాల అభివృద్ధి పథకం పై రైతు శిక్షణ, ఆస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 21,000 విత్తన కిట్లను పంపిణీ చేస్తున్నామని, ఒక్కో కిట్ విలువ సుమారు ?500 ఉంటుందని తెలిపారు. రైతులు కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. భూమి లేని వారు తేనెటీగల పెంపకం వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించేందుకు కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు నాబార్డ్, ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా 35% నుండి 45% వరకు సబ్సిడీ లభిస్తుందని, ఇందుకోసం రైతులు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ లుగా ఏర్పడాలని పిలుపునిచ్చారు. ఎఫ్.పి.ఓలకు అవసరమైన భూమిని కేటాయించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియాను వినియోగించాలని, ఆవు పేడ, మూత్రంతో చేసే ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఎస్టీ రైతులకు ప్రత్యేకంగా హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్‌లో 7 నుండి 10 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇప్పిస్తామని వెల్లడించారు. రైతులు ఎవరూ ధైర్యం కోల్పోవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 14416 కి కాల్ చేయాలని సూచించారు. పలువురు రైతులు వినాయక్ చౌక్ లోని రైతుబజార్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరగా, కమిటి ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని



హాజరైన రైతులు

కలెక్టర్ హామీ ఇచ్చారు. అంతకుముందు శాస్త్రవేత్తలు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, ప్రకృతి సాగు ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం రైతులకు ఉచితంగా కూరగాయల విత్తన, ఇతర కిట్లను కలెక్టర్ పంపిణీ చేసి తేనెటీగల పెంపకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, శాస్త్రవేత్త మల్లేష్, ఉద్యానవన అధికారులు అలేఖ్య, క్రాంతి కుమార్, ఏవో అష్రఫ్, రైతు సంఘం నాయకులు గోవర్ధన్ రెడ్డి, రైతులు, గ్రామస్తులు, ఇతర ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో జరగనున్న పదవతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టాస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుండి 27 వరకు పదవ తరగతి, ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని, పరీక్షా సమయాలు ఉదయం 9:00 నుండి 12:00 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు ఉంటాయని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 4 పదవతరగతి, 3 ఇంటర్మీడియట్‌కు కేటాయించినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో సీసీటీవీ కెమెరాల నిఘా ఉండాలని, తాగునీరు, వెలుతురు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా పత్రాల రవాణా, భద్రత కోసం పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 7 గంటల నుండే ఆర్టీసీ బస్సులను నడపాలని సూచించారు.

అదే విధంగా మార్చి 29 ఆదివారం రోజు జరగనున్న 'ఉల్లాస్' అక్షరాస్యత పరీక్షపై కలెక్టర్ సమీక్షిస్తూ,. జిల్లాలో సుమారు 20,000 మంది గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభ్యాసకులు ఈ పరీక్షకు హాజరవుతున్నారని, వారందరూ ఉత్తీర్ణులయ్యేలా చూడాలని లెర్నింగ్ సెంటర్ల నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు. వారందరికీ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేలా చూడాలని, బేస్‌లైన్ టెస్టులకు హాజరుకాని వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి రాజేశ్వర్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, ఓపెన్ స్కూల్ కో–ఆర్డినేటర్లు అశోక్, సుజాత్ ఖాన్, కలెక్టరేట్ పర్యవేక్షకురాలు శైలజా, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు..








శ్రీరామనవమి వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నా భక్తులు

నిర్మల్ జిల్లా బైంసా మార్చ్ 26 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని కామోల్, గ్రామంలో శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హోమాలు, భజనలు, కీర్తనలు జరుగుతుండగా, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. శ్రీరాముని కృపతో గ్రామంలో భక్తి వాతావరణం నెలకొని, ఆధ్యాత్మిక చైతన్యం విస్తరిస్తోంది. ఈ మహాయజ్ఞం ద్వారా ప్రజలకు ధర్మం, సనాతన సంస్కృతి, భగవద్గీత సందేశాలను చేరవేయడం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

శ్రీరామ నవమి రోజున ప్రత్యేక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# చిట్టాపూర్ లో వృద్ధుడు ఆత్మహత్య



**మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 26,**

జగిత్యాల జిల్లా,మల్లాపూర్ మండలం , చిట్టాపూర్ పూర్ గ్రామానికి చెందిన బొమ్మెన నర్సయ్య (75) అనే వృద్ధుడు అనారోగ్య కారణాల వల్ల ఆఊరు శివారులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు పోలీసు ల కథనం ప్రకారం, నర్సయ్య అనే వ్యక్తి గత రెండు రోజులుగా కనిపించడం లేదని బందువులు గాలిస్తుండగా చెట్టుకు ఉరివేసుకొని మరణించినట్లు మృతుని భార్య బొమ్మెన అనుమక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అధికారిక శ్రమదోపిడీని రద్దు చేయాలి..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు, సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం (26.03.2026) చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్ లో మహా ధర్నా నిర్వహించారు. టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి ధర్నాకు అధ్యక్షత వహించారు. సిపిఐ శాసన సభా పక్ష నాయకులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు హాజరై మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్షా ఉద్యోగులకు నామ మాత్రపు వేతనాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనసభలో ప్రస్తావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. -- కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలి

# రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి.



కోరుట్ల అమృత్ తెలంగాణ మార్చి 26: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధ మహిళ మృతి చెందింది. వివరాల్లోకి వెళితే...ఉదయం సుమారు 5:40 గంటల సమయంలో కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన కళ్లెం లింగవ (63) అల్లమయ్య గుట్టలోని జవహర్ నవోదయ స్కూల్ ముందు రోడ్డు దాటుతున్న సమయంలో, కోరుట్ల నుండి వేములవాడ వైపు వెళ్తున్న హీరో గ్లామర్ బైక్‌ను నడుపుతున్న యువకుడు అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడిపి ఆమెను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లింగవ తలకు మరియు ఎడమ కాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉండటంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అయితే మార్గమధ్యలో కోరుట్ల బస్టాండ్ సమీపానికి చేరుకునేలోపే ఆమె ప్రాణాలు కోల్పోయింది. మృతురాలి కుమారుడు కళ్లెం రామచందర్ (29) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

# ఆరోగ్యశ్రీ లో ఐసీయూలో సేవలు చేర్చమంటూ ప్రభుత్వాన్ని కోరిన కోరుట్ల ఎంఎల్ఏ

ప్రజల ఆరోగ్యం పట్ల ప్రేమ ఉన్న నాయకునికి భేష్..మంత్రి దామోదర రాజనర్సింహ .



కోరుట్ల అమృత్ తెలంగాణ మార్చి 26, కోరుట్ల ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ కి మాటల్లో స్పష్టత, అభ్యంతరకర భాషకు తావుండదు. ప్రజల ఆరోగ్యం పట్ల ఎంత ప్రేముందో మరోసారి తను అసెంబ్లీ లో మాట్లాడిన మాటల ద్వారా రుజువైంది. ఆరోగ్యశ్రీ లో ఇంటెన్సివ్ కేర్ (ఐఎబ) సేవలను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు ఐసీయూ,వెంటిలేటర్ వంటి అత్యవసర పరిస్థితుల్లో డబ్బులు చెల్లించలేని పేదవారు తమ ఆస్తులను అమ్ముకుంటున్నారని అయినా కూడా ప్రాణాలకు గ్యారెంటీ ఇవ్వలేకపోతున్నామని అన్నారు. అన్ని హాస్పిటల్లకి కాకపోయినా కనీసం ఒక జిల్లాకు 2–3 హాస్పిటల్స్ కైన ఈసేవలు వర్తింపజేయాలని కోరారు. సతహాగ డాక్టర్ అయినా ఎంఎల్ఏ సంజయ్ తను లేవనెత్తే ప్రశ్నలు ,సూచించే పరిష్కారాలు ఎప్పుడు ప్రజాశ్రేయస్కరంగా ఉంటాయని మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు

# కాంగ్రెస్ ఎన్నికల హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలి

అశ్వారావుపేట అమృత్ తెలంగాణ:మధ్యాహ్న భోజనం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పదివేల రూపాయల వేతనం పెంచాలని,మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల కమిటీ సభ్యురాలు యామిని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్లో మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల వాగ్దానాల కు సంబంధించి ప్రస్తావనే లేదని అన్నారు. మార్కెట్లో ధరలకు తగ్గట్లుగా విద్యార్థుల మెనూచార్జీలు పెంచకపోవడం వలన వంట ఏజెన్సీ లపై మోయలేని భారం పడుతుందని అన్నారు.

# జిల్లాలో ఇంధన కొరత లేదు: పుకార్లను నమ్మవద్దు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా మార్చ్ 26 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇటీవల కొన్ని పెట్రోల్ బంకుల వద్ద క్యూ లైన్లు కనిపిస్తున్న నేపథ్యంలో, పరిస్థితిని సమీక్షించి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు.

జిల్లాలో ఇంధన కొరత ఉందంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అపోహాలేనని స్పష్టం చేసిన కలెక్టర్, అవసరం లేకపోయినా ప్రజలు బంకుల వద్దకు చేరుకోవడం వల్ల అనవసర రద్దీ ఏర్పడుతోందన్నారు. పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా కొనసాగుతోందని, పెట్రోల్ బంకుల అసోసియేషన్ ప్రతినిధులు కూడా తమ వద్ద తగిన నిల్వలు ఉన్నట్లు ధృవీకరించినట్లు తెలిపారు.

ఎల్పీజీ గ్యాస్ సరఫరా సాధారణంగానే...

జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్, సరఫరా ప్రక్రియ యథావిధిగా కొనసాగుతోందని, వినియోగదారులు ఆందోళన చెందవద్దని సూచించారు.

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ

పరిస్థితిని దగ్గరగా గమనించేందుకు అదనపు కలెక్టర్లు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అవసరమైన చోట్ల వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు.

పానిక్ బాయింగ్ చేయవద్దు

సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల్లో వ్యాపిస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి ప్రజలు 'పానిక్ బాయింగ్'కు పాల్పడవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజలకు అవసరమైన ఇంధన వనరులు నిరంతరం అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు.



ఇంధన కొరత ఉందంటూ అపోహాలు వస్తున్న సందర్భంగా జిల్లా అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

# మీ సేవ ఆధార్ నిర్వాహకులు అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు......... మీ సేవలను సీజ్ చేస్తాం ఇ జిల్లా మేనేజర్ నదీమ్





మీసేవ ఆధార్ సెంటర్లలో తనిఖీలు నిర్వహిస్తున్న ఈ జిల్లా మేనేజర్ నదీమ్

నిర్మల్ జిల్లా మార్చ్ 26 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో ప్రజలకు అందుతున్న మీసేవా సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఇ-జిల్లా మేనేజర్ నదీమ్, జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్,తో కలిసి కుంటాల, భైంసా, కుబీర్ మండలాల్లోని మీసేవా కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలలో అందిస్తున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు. పౌరుల నుండి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు తప్ప ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయకూడదని స్పష్టంగా ఆదేశించారు. సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం జరగకుండా చూడాలని, ప్రతి దరఖాస్తును సమయానికి పరిష్కరించాలని సూచించారు. అలాగే, ఈఎస్‌డీ కార్యాలయం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అధికారులకు తెలిపారు. కేంద్రాలలో పారదర్శకత ఉండేలా అవసరమైన సూచనలు ఇచ్చారు. మీసేవా కేంద్రాలలో ప్రజలకు ఏవైనా ఉల్లంఘనలు కనుగొనబడిన పక్షంలో ఈఎస్‌డీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఎస్పీ ఆకస్మిక తనిఖీ:...... పోలీసులకు సూచనలు

నిర్మల్ జిల్లా, నర్సాపూర్ జి మార్చ్ 26 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కనబరుస్తున్న చొరవపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బందితో ఆమె శాంతి భద్రతల విషయంలో తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎస్సై గణేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు



నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ జానకి షర్మిల

# సూర్యం తండలో బోరు వేయించిన సర్పంచ్



సూర్యం తండాలో బోరు వేసిన దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 26 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని బూరుగుపల్లి గ్రామపంచాయతీ లో గల సూర్యం తండలో రామనవమి పురస్కరించుకొని సర్పంచ్ అరుణ్ లాల్ నాయక్, పుట్టిన రోజు సందర్భంగా ప్రజల దాహం తీర్చుడానికి తండా లో బోరువేయించడంతో

గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఇద్దరికీ 15 రోజుల జైలు శిక్ష

## మద్యం మత్తులో వాహనాలు నడిపి పట్టుబడ్డ సంఘటనలో కోర్టు తీర్పు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలి ఎస్సై గణేష్,




రోడ్డుపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై గణేష్

నిర్మల్ జిల్లా నర్సాపూర్-జి మార్చ్ 26 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు సందర్బాల్లో మద్యం మత్తులో వాహనలు నడుపుతూ పట్టుబడిన ఘటనలో 2025 లో పట్టుబడిన నర్సాపూర్-జి గ్రామానికి చెందినా అబ్దుల్ అహద్,కు కోర్టు డ్యూటి ఆఫీసర్ వినోద్ కుమార్, సెకండ్ క్లాసు మేజిస్ట్రేట్ నర్సయ్య, ముందు ప్రవేశ పెట్టగా, మేజిస్ట్రేట్, (15) రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ ఐ గణేష్, తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు బద్రత నియమాలు పాటించాలని,

అలాగే ఎవరు కూడ మద్యం త్రాగి వాహనాలు నడపవద్దు, ఎవరైనా నియమాలు పాటించనట్లై ఎంతటి వారైనా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ తెలిపిపారు

# నిర్మల్ : బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది శుభకరణ్



నిర్మల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన న్యాయవాది శుభకరన్

నిర్మల్ జిల్లా మార్చ్ 26 అమృత్ తెలంగాణ నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది శుభకరణ్, జిల్లా లో చేసిన సేవలకు గుర్తింపుగా బార్ ఎన్నికల్లో ప్రత్యర్థి లక్ష్మారెడ్డి పై 30 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించారు. వారం పది రోజులుగా ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికలలో మొత్తం 108 ఓట్లు పోలవగా ప్రత్యర్థి న్యాయవాది లక్ష్మారెడ్డికీ 39 ఓట్లు రాగా శుభకరణ్ కు 69 ఓట్లు పోలయ్యాయి. శుభకరణ్ వర్గీయులు శాలువలు పూలమాలలతో సన్మానించి, టపాసులు పేల్చి, సంబరాలు జరుపుకున్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ని అందజేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి తన మానవత్వాన్ని చాటుకుంది. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న బజార్హత్నూర్ గ్రామానికి చెందిన జల్కే పాండురంగకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ) ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును గురువారం అందజేశారు. నేరడిగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ఆయన చేతుల మీదుగా చెక్కును పాండురంగకు అందించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. అలాగే గత ప్రభుత్వాలు ప్రజల సమస్యలను పట్టించుకోలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేరువగా ఉంటూ సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ కార్యక్రమాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి నాయకులు కిషన్..విజేందర్, స్వామి, విట్టల్, రమేష్, కిషన్, మొగలన, గణేష్, రవి, నరేందర్, యువ నాయకులు ఎండీ సద్దాం, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు

# 27వ సారి రక్త దానం

## -జేసీ లక్ష్మణ్ వాడేకర్ జేసీఐ నిర్మల్ స్ఫూర్తి అధ్యక్షులు...

నిర్మల్ జిల్లా భైంసా మార్చ్ 26 అమృత్ తెలంగాణ భైంసా పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, జేసీఐ నిర్మల్ స్ఫూర్తి అధ్యక్షుడు జేసీ లక్ష్మణ్ వాడేకర్, మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటికే 26 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన ఆయన, ఈరోజు 27వ సారి ప్లేట్లెట్స్ దానం చేసి ఒక ప్రాణాన్ని కాపాడారు. భైంసా పట్టణంలోని దత్త సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సౌమ్య చాత గ్రామ అనే రోగికి అత్యవసరంగా ూం ప్లేట్లెట్స్ అవసరం ఏర్పడగా, విషయం తెలుసుకున్న వెంటనే లక్ష్మణ్ వాడేకర్, స్పందించి ఆస్పత్రికి చేరుకుని ప్లేట్లెట్స్ దానం చేశారు. రోగి పరిస్థితి విషమంగా ఉండగా, ఆయన చేసిన ఈ సేవ ప్రాణాధారంగా మారింది. ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిసినా వెంటనే స్పందించే ఆయన, ఎప్పుడూ సేవా భావంతో ముందుంటారు. ఆస్పత్రుల్లో రక్తం కోసం బాధపడుతున్న రోగులను చూసి వెంటనే రక్తదానం చేయడం ఆయనకు అలవాటుగా మారింది. అంతేకాకుండా, ఆనందిత ఫౌండేషన్, ఇంపాక్ట్ మరియు జేసీఐ వంటి సంస్థల ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తూ, యువతలో సేవాభావం పెంపొందిస్తున్నారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని యువతకు అవగాహన కల్పిస్తూ, మానవత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ సేవా తపనకు స్థానిక ప్రజలు, స్నేహితులు మరియు వివిధ సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఆయనలాంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ, మరెంతో మందిని సేవా మార్గంలో నడిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సున్నపు పోశెట్టి, గదినం లక్ష్మణ్, రక్త నిధి కేంద్ర సహాయకుడు గోపాల్ జాదవ్ తదితులు పాల్గొన్నారు.



రక్తదానం చేసి ప్రాణాన్ని కాపాడిన వాడే కార్ లక్ష్మణ్


# రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆర్ఐ సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తాంసీ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ)గా విధులు నిర్వహిస్తూ, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మరణించిన మడపాచీ సంతోష్ కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం పరామర్శించారు. భీంపూర్ మండలం కరంజి (టి) గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ప్రభుత్వం తరపున ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, భీంపూర్, తాంసి తహసీల్దార్లు రమేష్, లక్ష్మీ, కలెక్టరేట్ ఏవో వర్ణ, రెవెన్యూ అధికారులు కార్తీక్, రాజేశ్వర్, కుటుంబ సభ్యులు సంగీత, చంద్ర శేఖర్, రుతిక్, తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల బార్ అసోసియేషన్ 2026-27 కార్యవర్గం ఎన్నికల నోటిఫికేషన్

### ఏప్రిల్ 4 న ఎన్నికలు



కోరుట్ల అమృత్ తెలంగాణ మార్చి 26: కోరుట్ల బార్ అసోసియేషన్ ఎన్నికల కోసం ప్రధాన ఎన్నికల అధికారిగా ముబీన్ పాషా, ఎన్నికల అధికారులుగా గోసికొండ సురేష్ చింత సూర్య నారాయణప్రసాద్ కోరు ట్ల పట్టణం లోని కోర్టు లో గురువారం బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో బార్ అసోసియేషన్ 2026-27 నూతన కార్యవర్గం కు ఎన్నికలకు ప్రధాన ఎన్నికల అధికారిగా, సీనియర్ న్యాయవాది ఎండి ముబీన్ పాషా,ఎన్నికల అధికారులుగా గోసికొండ సురేష్ , చింత సూర్య నారాయణ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ నెల 27 న నోటిఫికేషన్ విడుదల, 28,29న నామినేషన్ ల స్వీకరణ,,30 న నామినేషన్ల పరిశీలన, 31 న ఉపసంహరణ , అభ్యర్థుల తుది జాబితా ప్రకటన ఉంటుందని , ఏప్రిల్ 4 న పోలింగ్ నిర్వహించి అదే రోజున ఫలితాలను ప్రకటిస్తామని ఎన్నికల అధికారులు ముబీన్ పాషా , గోసికొండ సురేష్ , చింత సూర్య నారాయణ ప్రసాద్ తెలిపారు.

## సఖి సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్

భువనగిరి: జిల్లాలో మహిళల భద్రత, సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సఖి సెంటర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. గురువారం హౌసింగ్ బోర్డ్‌లో గల సఖీ సెంటర్‌ను కలెక్టర్ సందర్శించారు. సఖీ సెంటర్ లో ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌లో అందిస్తున్న సేవలను పరిశీలించి, బాధిత మహిళలకు అందుతున్న సహాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సఖీ సెంటర్ కి ఎలాంటి కేసులువస్తున్నాయని, వచ్చిన కేసులకు ఎలా కౌన్సిలింగ్ ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి సెంటర్ కీలక పాత్ర పోషించాలన్నారు. సఖి సెంటర్‌లో మహిళలకు అందిస్తున్న కౌన్సెలింగ్, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న మహిళలకు తక్షణ సహాయం అందించే విధంగా సిబ్బంది పనిచేయాలని అన్నారు.

## రిటైర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

### మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి




జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 26:జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో రిటైర్డ్ ఉద్యోగస్తులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు మాజీ మంత్రివర్యులు తాడిపర్తి జీవన్ రెడ్డి,ఆయన మాట్లాడుతూ... రిటైర్డ్ ఉద్యోగస్తులు మొదటి నుండి తనతో కలిసి ఉన్నారని అన్నారు రాబోయే రోజుల్లో కూడా అండగా నిలవాలని కోరారు పట్టభద్రుల ఎమ్మెల్సీకి పోటీ చేస్తున్న సమయంలో కలవగానే నన్ను ఆదరించి నా గెలుపులో భాగస్వాములు అయినారు మీ ప్రతి సమస్య పైన శాసనమండలిలో నా గొంతును వినిపించాను ప్రభుత్వం వచ్చిన ప్రభుత్వం లో ఉండి మీ సమస్యల పైన మాట్లాడాను రాబోయే రోజులలో కూడా సమస్యల పట్ల మాట్లాడుతాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను అన్నారు.

## జాతీయ రహదారి విస్తరణలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అమృత్ తెలంగాణ మంచిర్యాల న్యూస్ మార్చి 26, 2026: జాతీయ రహదారి 63 విస్తరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం తిమ్మాపూర్ ప్రాంతంలో ఆర్మూర్ నుండి చంద్రాపూర్ జాతీయ రహదారి 63 పనులను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణ పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మందమర్రి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు



కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను నిబంధనలకు లోబడి చేపట్టేలా అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. నివాసాల నుండి సేకరించిన చెత్తలో ఉపయోగకరమైన వాటిని వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో వీధి కుక్కల స్వైరవిహారం

భువనగిరి: అమృత్ తెలంగాణ: భువనగిరి పట్టణంలో వీధి కుక్కలు మరోసారి పంజా విసిరాయి. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ దాడుల్లో ముగ్గురు చిన్నారులు తీవ్రంగా గాయపడగా, ఒక బాలుడి పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారింది. తారకరామ నగర్‌లో విషాదం తారకరామ నగర్‌కు చెందిన డ్రైవర్ సందెల రాహుల్ కుమారుడు ప్రియాంష్ (4) ఇంటి బయట ఆడుకుంటుండగా, ఒక్కసారిగా వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ దాడి ఎంత భీభత్సంగా జరిగిందంటే.. కుక్కలు చిన్నారి ముఖంపై తీవ్రంగా గాయపరచడమే కాకుండా, కనుగుడ్డును పీకి పక్కన పడేశాయి. తీవ్ర రక్తస్రావంతో అల్లాడిపోతున్న చిన్నారిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.


ఆర్.బి నగర్‌లో ఇద్దరు విద్యార్థులకు గాయాలు

మరో ఘటనలో, ఆర్.బి నగర్‌లో వీధి కుక్కలు హల్‌చల్ సష్టించాయి. వీధిలో వెళ్తున్న కమల్ కుమారుడు అగర్వాల్‌తో పాటు, అదే వీధికి చెందిన శంకర్ కుమారుడు తన్విష్‌పై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో వారిద్దరికీ కాళ్లపై తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ప్రజల ఆందోళన

పట్టణంలో వరుసగా జరుగుతున్న కుక్కల దాడులతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పిల్లలను బయటకు పంపాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి వీధి కుక్కల బెడద నుండి తమను కాపాడాలని బాధ్యులు కోరుతున్నారు.

## పవన్ కళ్యాణ్ నుంచి ఆ విషయం నేర్చుకోవాల్సిందే!



హీరోయిన్లు ఎవరైనా సరే టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్తారు. కానీ నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. మున్నా మైఖెల్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమకు పరిచయమైన నిధికి ఆ సినిమా తర్వాత తెలుగులో అవకాశాలొచ్చాయి. దీంతో అమ్మడు టాలీవుడ్ లోనే సినిమాలు చేసుకుంటూ ఇక్కడే ఉండిపోయింది. తాను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చానని, సినిమాల్లోకి రావడమే తనకు సక్సెస్ తో సమానమని చెప్తున్న నిధి, తాను నమ్మిన కథలను మాత్రమే సెలెక్ట్ చేసుకుని, వాటిపైన మాత్రమే ఫోకస్ చేస్తానని అంటోంది. వరుసగా కమర్షియల్ సినిమాలు చేయడానికి తానేమీ హీరోని కాదని, ఒకవేళ అలా చేసినా అన్నీ ఒకే తరహా సినిమాలు చేస్తున్నానని విమర్శిస్తారని, అందుకే గొప్ప కథలను ఎంచుకుని మరీ చేస్తున్నట్టు నిధి పేర్కొంది అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి యంగ్ హీరోలతోనే సినిమాలు చేసుకుంటూ వచ్చిన నిధి ఒక్క స్టార్ హీరోతో కూడా కలిసి నటించింది లేదనుకుంటున్న టైమ్ లో అమ్మడికి ఒకేసారి పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లుతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో అవకాశాలొచ్చాయి. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సరసన ఛాన్స్ రావడంతో నిధి కెరీర్ టర్న్ అయిపోతుం దనుకున్నారంతా. కానీ ఆ సినిమాలు ఇప్పటివరకు రిలీజైంది లేదు. ఏదో కారణాలతో సినిమాలు వాయిదాల మీద వాయిదాలు పడుతుండటంతో చేసేదేమీ లేక నిధి ఆ సినిమాల రిలీజుల కోసం వెయిట్ చేస్తుంది. ఇదిలా ఉంటే ఆ ఇద్దరు హీరోలతో కలిసి నటించిన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను నిధి తాజాగా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. లైలా స్థానం ఎంతంటే? వీరమల్లు కోసం తాను ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, కథక్ నేర్చుకున్నానని, పవన్ తో కలిసి నటించే అవకాశం రావడమే తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పిన ఆమె, ఆయన సెట్స్ లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారని, యాక్షన్ అని చెప్పగానే చుట్టుపక్కల ఏం జరుగుతుందో కూడా పట్టించుకోకుండా తన పాత్రలోకి వెళ్తారని, ఆయన్ను చూసి ఆ క్వాలిటీని అలవాటు చేసుకోవాలనుకుంటున్నట్టు చెప్పింది నిధి.

## సెకండ్ ఇన్నింగ్స్ కి రెడీ అంటున్న ముద్దుగుమ్మ..!

బెంగళూరు భామ ప్రణీత నటించిన తక్కువ సినిమాలతోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోకపోయినా సరే ప్రణీత అంటే ఇష్టపడే ప్రేక్షకులు కూడా ఉన్నారని చెప్పొచ్చు. కన్నడంలో పోకిరి రీమేక్ సినిమాతో తెరంగేట్రం చేసిన ప్రణీత తెలుగులో కూడా సినిమాలు చేసింది. యువ హీరోలు తనీష్ రామ్ సినిమాల్లో నటించిన ప్రణీత సుభాష్ పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో కూడా నటించి మెప్పించింది. ఓ పక్క సినిమాలు చేస్తూనే సడెన్ గా అమ్మడు పెళ్లి చేసుకుని షాక్ ఇచ్చింది. బిజినెస్ మెన్ నితిన్ రాజ్ తో ప్రణీత పెళ్లి అందరిని సర్ ప్రైజ్ చేసింది. ప్రణీతకి అప్పుడే పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేకపోయినా నితిన్ రాజ్ పెళ్లి ప్రపోజల్ తెచ్చే సరికి ఆమె కాదనలేకపోయిందట. ఈ జూన్ లో ఒక బేబీకి కూడా జన్మనిచ్చింది ప్రణీత. ఆఫ్టర్ మ్యారేజ్ సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రణీత కరోనా లాక్ డౌన్ టైం లో తన సోషల్ యాక్టివిటీస్ తో ప్రేక్షకులను అలరించింది. తనవంతు సాయంగా కొవిడ్ లాక్ డౌన్ టైం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసింది ప్రణీత. ఇక ఇప్పుడు ప్రణీత మళ్లీ సినిమాలు చేసేందుకు రెడీ అంటుంది. సెకండ్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ




ఒక మదర్ గా నా కర్తవ్యాన్ని పూర్తి చేశాను.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను అంటూ చెప్పింది. పాపని పుట్టగానే నీ కర్తవ్యం పూర్తయిందా అంటూ ప్రణీత మీద నెటిజెన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే భర్త ఎంత బిజినెస్ మెన్ అయినా కూడా తనకంటూ ఒక జాబ్ రోల్ ఉండాలని మళ్లీ తనకు ఇంత క్రేజ్ తెచ్చిన సినిమాల పైనే ఫోకస్ చేయాలని చూస్తుంది ప్రణీత. అందుకే తన ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అలరిస్తుంది. ఈమధ్యనే మళ్లీ తన హాట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది ప్రణీత.

## ఎన్టీఆరా.. మజాకా.. జపాన్ భాషలో రప్ఫాడించాడు..!

మెగా పవర్ స్టార్ రాంచరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్లో తెరకెక్కిన మూవీ 'ఆర్ఆర్ఆర్ (రౌద్రం రణం రుధిరం). మెగా నందమూరి అభిమానులతోపాటు యావత్ ఇండియన్ ప్రేక్షకులను 'ఆర్ఆర్ఆర్' మూవీ ఓ రేంజులో ఆకట్టుకుంది. విడుదలకు ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచిన రాజమౌళి అందుకు తగ్గట్టుగానే 'ఆర్ఆర్ఆర్'ను తెరకెక్కింది.'అల్లూరి'గా రాంచరణ్ కొమురంభీంగా రాంచరణ్ సీతగా అలియాభట్ బ్రిటిష్ ప్రిన్సెస్ గా ఓలివియాలు నటించారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ వెటరన్ బ్యూటీ శ్రియ శరణ్ సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను నెలకొల్పి నిర్మాతలకు కాసులవర్షం కురిపించింది. తాజాగా ఈ మూవీని జపాన్ భాషలోనూ విడుదల చేస్తున్నారు. ఈక్రమంలోనే 'ఆర్ఆర్ఆర్' బృందం జపాన్ రాజధాని టోక్యోలో పర్యటిస్తోంది. ఉదయం నుంచే రాంచరణ్ ఉపాసన ఎన్టీఆర్ ప్రణతి రాజమౌళి రమ తదితరులు 'ఆర్ఆర్ఆర్' ప్రమోషన్స్ ను ఓ రేంజులో చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు నెట్టింట్లో వైరల్ గా మారాయి. కొద్దిసేపటి క్రితమే 'ఆర్ఆర్ఆర్' బృందం టోక్యో వీధుల్లో 'దోస్తీ' పాటకు సందడి చేస్తూ రోడ్డును దాటారు. ఈ వీడియోను ఎన్టీఆర్ రాంచరణ్ పోస్టు చేయగా వైరల్ అయింది. అయితే తాజాగా ఎన్టీఆర్ అభిమానులు మరో వీడియోను నెట్టింట్లో వైరల్ చేస్తున్నారు. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా టోక్యోలో 'ఆర్ఆర్ఆర్' టీం మీడియా ప్రెస్ మీట్ నిర్వహించింది. అయితే ఎన్టీఆర్ ఎవరూ ఊహించని విధంగా జపాన్ భాషలో మాట్లాడి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. జపాన్ భాషలో అభిమానులను పలుకరించడంతోపాటు వారిని ఉత్తేజపరిచాడు. సుమారు 70 సెకన్ల నిడివితో ఉన్న ఈ వీడియో ఎన్టీఆర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.






అవనీత్ కౌర్ హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com